పత్రికాప్రకటన కాకినాడ, 3.9.2018

పారిశుద్యం, ఆరోగ్య జాగ్రత్తలు పాటించి డెంగ్యూ వ్యాధిని దూరంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.టి.ఎస్.ఆర్.మూర్తి ప్రజలను కోరారు.

సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విరవ పిహెచ్‌సి పరిధిలోని విరవ, కాండ్రేగుల గ్రామాల్లో వైద్య అధికారుల బృందాలు పర్యటించి ప్రజలకు డెంగూ వ్యాధి నిరోధంపై ఆరోగ్య విద్యా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు డియంహెచ్‌ఓ డా.టి.ఎస్.ఆర్ మూర్తి హాజరై డెంగూ వ్యాది లక్షణాలు గమనించిన ప్రాంతాల్లో పాటించ వలసిన జాగ్రత్తలను వివరించి వ్యాధి పట్ల అనవసరమైన ఆందోళన చెంద నవసరం లేదని తెలిపారు. ముఖ్యంగా వ్యక్తిగత, సామాజిక పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

ఈ పర్యటనలలో డఐఓ డా.మల్లికార్జున్, జిల్లా మలేరియా అధికారి తులసి, పిహెచ్‌సి వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)